

## సమృద్ధి వర్షాలు కురిసి
# పాడి పంటలు తుల తూగాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి శ్రీ మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

2




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

సోమవారం | 19 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08




# పల్లకి సేవలో భవాని మాత



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎలికట్ట భవానీ మాత ఆలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు

అమ్మవారి పల్లకి సేవలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎలికట్ట గ్రామంలో ఉన్న శ్రీ భవానీ మాత ఆలయంలో అమ్మవారికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్‌నగర్ మున్సిపల్ ..మిగతా 2లో

# అలరించిన బతుకమ్మ సందడి

ప్రత్యేక ఆకర్షణగా 14 అడుగుల బతుకమ్మ







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ డివిజన్ లోని వివిధ మండల కేంద్రాలు, గ్రామాల్లో పట్టణంలో వాడవాడ గల్లీ గల్లీ సద్దుల బతకమ్మతో 9 రోజుల బతుకమ్మ సంబరాలు ఘనంగా ఆదివారం రాత్రి ముగిసాయి. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం, గాయత్రి గేటెడ్ అవెన్యూ, వాసవి కన్యకాపరమేశ్వ రి ఆలయ ప్రాంగణం, రెడ్డికాలనీ కోదండ రామాలయం, ఈదులగూడ, ఎన్ఎస్పి క్యాంపు లోని ఆంజనేయలయం, ప్రతి వాడలోను బతుకమ్మలు నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో సుమారు 14 అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొంతమంది ..మిగతా 2లో

# రెప్పపాటు కరెంట్ పోలే !

కాంగ్రెసోళ్లకు కరెంటివ్వడం చేతకావట్లే

దోచుకోవడం దోచుకోవడమే మంత్రుల పని

అపర చాణక్యుడు పటిష్ట వ్యూహకర్త కేసీఆర్

మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాట్ కామెంట్స్



**సూర్యాపేట, అక్షిత బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రభుత్వ పాలనపై అవగాహన లేక పాలించడం చేత కావట్లేదని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆయన జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం చేయాలో దిక్కుతోచక ..మిగతా 2లో






# బతుకమ్మ ఘాట్‌లో నీరు కరువు

అధికారుల నిర్లక్ష్యం మహిళా భక్తుల తప్పని తిప్పలు

స్థానిక నాయకుల ఆగ్రహం..

**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి :** సైబరాబాద్ కార్పోరేషన్ కుత్బుల్లాపూర్ జూన్ కొంపల్లి సర్కిల్ కార్యాలయం పరిధి సాయిబాబా నగర్ డివిజన్ సూరారం కట్ట మైసమ్మ బతుకమ్మ ఘాట్ వద్ద సిఎంసీ అధికారుల అరకొర ఏర్పాట్లు చేయడంతో మహిళలు బతుకమ్మలు ఆడి వదలడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. బతుకమ్మ ఘాట్ లో సరిగ్గా నీరు లేకపోవడంతో మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నట్లు స్థానికులు ..మిగతా 2లో

## అలరించిన బతుకమ్మ సందడి

మొదటి పేజీ తరువాయి...



మహిళలు భారీ బతుకమ్మలను రిక్షాలో తీసుకు వచ్చారు. బతుకమ్మలో ఎమ్మెల్యే సతీమణి బి.మాధవి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సతీమణి, మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ బతుకమ్మ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషనవీన్, గ్రామీణఅభివృద్ధి ఎపిడి గార్లపాటి జ్యోతిలక్ష్మి, మునిసిపల్ మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, ఐద్వా నాయకులు పాదురు గోవర్ధన, సాధన, రమ్య, యాదమ్మ, మంజుల, పద్మ, బొందు పార్వతిలు పాల్గొన్నారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మున్సిపాలిటీ అధికారులు పారిశుద్యం, విద్యుత్దీపాలు ఏర్పాటు చేశారు. డిఎస్పి జి.రవి ఆధ్వర్యంలో ఒన్ టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు నావభూషణం, సోమనర్సయ్య, ప్రసాద్, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు.

## సమృద్ధి వర్షాలు కురిసి పాడి పంటలు తుల తూగాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి శ్రీ మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి అవరోధాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బతుకమ్మ ఘాట్‌లో నీరు కరువు



మొదటి పేజీ తరువాయి...

తెలిపారు ,బతుకమ్మలు వదల డానికి నీరు అందకపోవడంతో మహిళలు కిందికి వంగి మరి ప్రమాదకరంగా బతుకమ్మలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. స్థానిక నాయకులు ముందస్తుగానే కుత్బుల్లా పూర్ జోనల్ కమిషనర్ను కలిసి ఏర్పాట్లు చేయాలని వినతి పత్రాలు ఇచ్చిన కొంపల్లి సిఎంసి అధికారులు పట్టించుకోకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పల్లకి సేవలో భవాని మాత

మొదటి పేజీ తరువాయి...



చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న నాయకులకు ఆలయ నిర్వాహకులు, భక్తులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, గ్రామ సర్పంచ్ నవకిరణి నర్సింహ, పట్టణ సీఐ సీతారాం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, గిరిజన ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, మాజీ ఎంపీపీ మంచన పల్లి శివ శంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, సింగల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి పురుషోత్తం రెడ్డి, అంబటి ప్రభాకర్,శ్రీశైలం, తాలూకా ఎస్సీ సెల్ చైర్మన్ జాంగారి రవి, లింగ రెడ్డి గూడ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, మనీష్, నీరటి వాసు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను, రోగుల పరిస్థితి, ఆసుపత్రికి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వ్యాధుల వివరాలు తెలుసుకుని వైద్యులకు పలు సూచనలు చేశారు. వార్డులను స్వయంగా పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పండుగల వేళలలో కూడా ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు వైద్యులు తప్పనిసరిగా విధులలో



అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం ఎమర్జెన్సీ వార్డు నిరంతరం తెరిచి ఉంచాలని, కనీసం ఒక మెడికల్ డాక్టర్ విధిగా అందుబాటులో ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రెప్పపాటు కరెంట్ పోలే !

మొదటి పేజీ తరువాయి...

ఈ ప్రభుత్వం చేతులెత్తేస్తుందన్నారు. సీఎం, మంత్రులు కేవలం స్కాములు, వాటాల కొరకే పని చేస్తున్నరని ఆరోపించారు. ప్రస్తుతం ఈ రాష్టంలో కరువు పరిస్థితి స్పష్టంగా కనపడుతుందని, తెలంగాణ నుంచి వెళుతున్న నీళ్లతోనే ఆంధ్ర రాష్ట్రం లబ్ధి పొందుతుందన్నారు.ఇప్పటి వరకు కృష్ణానది నుండి మన రాష్ట్రం 18 టీఎంసీల నీళ్లు కూడా వాడలేక పోయిందని విమర్శించారు.కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేస్తే ప్రతీ చెరువు మత్తడి దునికేదని,తెలంగాణ ప్రాజెక్ట్ లన్నీ నిండుకుండలా ఉండేవని వెల్లడించారుఇక గోదావరి నుండి మన రాష్ట్రం 250 టీఎంసీల నీళ్లు ఎత్తుకు వచ్చే వాళ్ళ చెప్పారు.మాజీ సిఎం కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో కరువు అనేదే లేదని,కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు.కేవలం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కరువు పరిస్థితి దాపురించిందని, సుందిళ్ల,అన్నారం ప్రాజెక్టుకు తట్టేడు మట్టి,మాలు అవసరం లేకుండానే ప్రారంభించ వచ్చన్నారు.ఎన్నినో వస్తదని ఏడాది ముందు నుంచే నిపుణులు చెబుతున్నప్పటికి కూడా ఈ ప్రభుత్వం ఏం పట్టినట్టుగా నిద్రావస్థలో ఉందని విమర్శించారు.కెసిఆర్ హయాంలో రెప్పపాటు కరెంట్ పోనీ రాష్ట్రంగా రికార్డు సృష్టించిన విషయం ప్రజలకు తెలుసన్నారు.కానీ ప్రస్తుతం రాష్ట్రంలో కరెంట్,నీళ్ల సమస్య ఎవరిని అడిగినా చెప్తారన్నారు. యాదాద్రి ఫవర్ ప్లాంట్ విషయంలో వాళ్లు మాట్లాడేవన్నీ పచ్చి అబద్దాలని, అధికారుల నిర్లక్ష్యం ఉంటే తెలిసిన వెంటనే మెమోలు ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులను బలి పశు వులను చేసే కుట్రలు చేస్తున్నదని, ప్రయివేట్ బొగ్గు కమిషన్లకు ఆశపడి సింగరేణిని బదనాం చేయడం సరికాదన్నారు.మీకు చేతకాకపోతే మాకు




అప్పగించండి. విద్యుత్, నీళ్లు ఎట్లా ఇవ్వొచ్చో చూపిస్తామన్నారు.మన రాష్ట్ర వనరులను దోచి పరాయి రాష్ట్రాన్ని బాగు చేసేందుకే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది తప్ప తెలంగాణ ప్రజల కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ విషయాన్ని ఉద్యోగస్తులు, అన్ని రంగాల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.మళ్లీ కెసిఆర్ రాగానే అన్నింటిని ఎలా పునరావృతం చేసుకోవాలో మాకు తెలుసన్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**నేలపట్లలో 5కే రన్ ప్రారంభించిన డి.ఎస్.పి**

**ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు...**

**డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్ :** ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చౌటుప్పల్ డిఎస్పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు.దసరా పండుగ సందగర్భంగా ఆర్గనైజర్ దబ్బటి రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో నిర్వహించిన '5కే రన్ అండ్ వాక్' ను ఉదయం 6-00 గంటలకు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని విజయదశమి పండుగను పురస్కరించుకుని నేలపట్లలో దబ్బటి రాములు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన '5కే రన్ అండ్ వాక్' కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. నిత్య జీవితంలో వ్యాయామం అలవర్చుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలిపారు . గతంలో కూడా ఇలాంటి ఉత్తమ కార్యక్రమాలు నిర్వహించిన దబ్బటి రాములు గౌడ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా గ్రామంలోని యువతను, ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ మరిన్ని క్రీడా, సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పరుగు పందెం, నడకలో పాల్గొన్న క్రీడాకారులకు, గ్రామస్తులకు, ప్రజలందరికీ డి.ఎస్.పి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పరుగు, నడక పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జ్ఞాపికగా మెడల్స్ లను అందజేశారు. అనంతరం క్రీడాకారులకు, అతిథులకు దబ్బటి రాములు గౌడ్ సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించారు. క్రీడాకారులు రాములు గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారిని శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కౌన్సిలర్స్ పాక చిరంజీవి,ఉదరి యాదయ్య, రావుల స్వామి,పందుల లింగస్వామి,లింగ స్వామి, ప్రకాష్ ,మాజీ సర్పంచ్ లు కప్పల శ్రీనివాస్, చౌట వేణు గోపాల్ , వంగాల బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ బట్టి శ్రీనివాస్ , వార్డ్ మెంబర్లు బూడిద లింగ స్వామి, కత్తుల సాయి కుమార్, గంజి లింగేశ్, చౌట శివ గౌడ్,సర్కిల్ ఇన్స్పెక్టర్, బాల రాజు,మందోళ్ళ గూడెం గ్రామ ఉప సర్పంచ్,శ్రీధర్ రెడ్డి, స్థానిక వాకర్స్ దప్పు స్వామి, జిన్న సంతోష్ రెడ్డి, చిన్నం నర్సింహా,మదన్,కిరణ్, వెంకటేష్,సంజీవ, సైదుల్, భాస్కర్, బుట్టి సత్యం, చంద్ర శేఖర్, డబ్బాతి బాలరాజు, చిన్నం శివ శంకర్,భాను,తేజ, అరుణ్, ప్రవీణ్,మహేష్, సత్యం, వినోద్,జగత్, ప్రజాప్రతినిధులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భజనలతో ఆధ్యాత్మిక సందడి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** సిరిపురం గ్రామంలో కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సాయంత్రం శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక



వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి, భజన మండలి చైర్మన్ కంకల మల్లేశం, శివాలయం చైర్మన్ రాపోలు రమేష్, బల్గూరి రవి, బల్గూరి లింగస్వామి, బల్గూరి రమేష్, బల్గూరి నరసింహ, వడ్డేపల్లి విఠోబ, తుంగ మార్కెయ్య, సిలువేరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగునూరు శ్రీ దుర్గా భవాని దేవాలయంలో అమ్మవారికి

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా నగునూరులోని శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని దేవాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి



పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారిని ప్రార్థించారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## దుర్గాష్టమి సందర్భంగా జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** విజయదశమి పండుగను పురస్కరించుకుని దుర్గాష్టమి రోజు జిల్లా సాయుధ దళం (ఏఆర్) కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఆయుధ పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన ఆయుధాలు, వాహనాలకు ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకుని ఆయుధ పూజ నిర్వహించడం ఒక గొప్ప సంప్రదాయమని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. సమాజంలోని చెడును పారద్రోలి, ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు జగన్, రాఘవరావు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్మ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది , ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర వేడుకకు హాజరై చిన్నారి కీర్తనను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి లి ఒప్పి తండా గ్రామానికి చెందిన రాత్లావత్ రమేశ ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె కీర్తన పుట్టుచీర వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి కీర్తనను ఆప్యాయంగా ఆశీర్వదించి, ఆమె భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సగర సంగం కమిటీ హాలుకు 5 లక్షలు మంజూరు

**అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి:** అప్పాయి పల్లి గ్రామ సగర సంగం కమిటీ హాలుకు 5 లక్షల రూపాయల మంజూరు. ప్రొసీడింగ్ కాపీని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదివారం ప్రొసీడి ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో సగర సంగం గ్రామ అధ్యక్షులు ఆవుల మల్లయ్య గ్రామ సర్పంచ్ విజయ , మాజీ సర్పంచ్ రవీందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర ఒకటవ వార్డు మెంబర్ ఇందిరా ఎల్ల స్వామ అలాగే గ్రామ సగర సంఘం నాయకులు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# చౌటుప్పల్ బస్టాండ్‌లో బస్సుల సమాచారంపై గందరగోళం!

### వలిగొండకు బస్సు లేదన్న కంట్రోలర్..

### చెప్పిన మరుక్షణమే బస్టాండ్‌లోకి వచ్చిన బస్సు!



**చౌటుప్పల్ అక్షిత ప్రతినిధి:** ప్రయాణికులకు బస్సుల సమాచారం అందించాల్సిన బస్టాండ్ కంట్రోలర్‌కే బస్సుల రాకపోకలపై స్పష్టత లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చౌటుప్పల్ నుంచి వలిగొండకు వెళ్లేందుకు బస్సు ఉందా అని బస్టాండ్‌లోని కంట్రోలర్‌ను సంప్రదించగా, ఆదివారం రోజు బస్సులు లేవని సమాధానం ఇచ్చినట్లు ప్రయాణికులు తెలిపారు. అయితే, ఆయన అలా చెప్పిన కొద్దిసేపటికే బస్సు బస్టాండ్‌లోకి రావడంతో ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రయాణికులకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆర్టీసీ సిబ్బందిపై ఉంది. బస్సుల రాకపోకలపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే వారు బస్సుల కోసం ఎదురుచూస్తూ సమయం వృథా చేసుకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, బస్సుల రాకపోకలపై కచ్చితమైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# బీజేపీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రౌతు కళ్యాణ్



**నడిగూడెం,అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రౌత్ కళ్యాణ్ నియమితులైన సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి రౌత్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, యువతను రాజకీయాల్లో చైతన్యవంతులను చేయడానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతను సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ బాధ్యత తనకు అప్పగించడంలో సహకరించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి,నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ కు రౌత్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి సర్పంచ్ ఆర్థిక సాయం



**రామన్నపేట,అక్షిత ప్రతినిధి:** యాదాద్రి జిల్లా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బాణాల గోపాల్ కుమారుడు రోహిత్ కి ఆదివారం రామన్నపేట శివారులో జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, పరిస్థితి విషమంగా ఉండటంతో విషయం తెలుసుకున్న ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ బాధితుడిని పరామర్శించారు. రోహిత్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 (పదివేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.

# ఆధ్యాత్మికతతో మానవతా విలువలు పెరుగుతాయి...

### ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలి...

### అల్లా కోసం రోజు మసీదుల్లో ప్రార్థనలు చేయాలి....

### తమ్మర బండపాలెంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవంలో మత పెద్దలు జాఫర్ పాషా, అబ్దుల్ ఖాదీర్ రాషాది...



**కోదాడ అక్షిత ప్రతినిధి:** జమియతుల్ ఉలమా సూర్యాపేట జిల్లా సెక్రటరీ, మదీనా ఎడ్యుకేషనల్ చైర్మన్ మౌలానా ముహమ్మద్ అహ్మద్ నద్వీ ఆధ్వర్యంలో మసీదు ప్రారంభ వేడుకలు నిర్వహించారు

ఆధ్యాత్మికతతో మానవతా విలువలు పెంపొందుతాయని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకొని సన్మార్గంలో నడవాలని మత పెద్దలు జాఫర్ పాషా, అబ్దుల్ ఖాదీర్ రాషాది లు అన్నారు. కోదాడ మున్సిపల్ పరిధి లోని తమ్మర బండపాలెంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జమియతుల్ ఉలమా సూర్యాపేట జిల్లా సెక్రటరీ, మదీనా ఎడ్యుకేషనల్ చైర్మన్ మౌలానా ముహమ్మద్ అహ్మద్ నద్వీ లఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మత పెద్దలు, ముస్లిం మతస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ, మసీదులు ప్రార్థనలకు మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక చింతనకు, నైతిక విలువల పెంపునకు కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముస్లింలు అల్లా ఆరాధన కోసం మసీదుల్లో క్రమం తప్పకుండా ప్రార్థనలు నిర్వహించాలని సూచించారు. నమాజ్‌తో మానసిక ప్రశాంతత లభించడంతో పాటు క్రమశిక్షణ, సోదరభావం, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. దైవభక్తి మనిషిని చెడు మార్గాలకు దూరంగా ఉంచి మంచి నడవడికను అలవర్చుతుందని అన్నారు.

కొత్త మసీదు నిర్మాణానికి సహకరించిన దాతలు, గ్రామస్తులను అభినందించారు. ప్రార్థనా మందిరాల నిర్మాణం సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలో సుఖశాంతులు, సోదరభావం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మసీదు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మౌలానా మహ్మద్ అహ్మద్ నద్వీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మత పెద్ద అయజుద్దీన్ ,స్థానిక వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి, మసీదు సదర్ షేక్ లాల్ సాబ్ కమిటీ సభ్యులు, స్థానికులు పలు మసీదుల ఇమామ్ లు, ఆలీమ్ లు, హాఫీజ్ లు, ఇమామ్ లు మౌజన్ లు ఉన్నారు.

# నయా నగర్‌లో జ్యోతి అపార్ట్ మెంట్ వద్ద వైభవంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు....

### భారీ సంఖ్యలో మహిళలతో అమ్మ వారికి హారతులు....

### కని విని ఎరుగని రీతిలో నవరాత్రుల వేడుకలు...

### చిన్నారుల శివతాండవ నృత్య ప్రదర్శనలతో పరవశించిన భక్తజనం



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంలోని నయా నగర్ జ్యోతి అపార్ట్మెంట్ గ్రౌండ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ నయ నగర్ లో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిభావంతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వందలాది మంది మహిళలు అమ్మ వారికి హారతులు సమర్పించారు. అమ్మవారి వేషధారణలను సౌలత్ బ్యూటీ పార్లర్ సలీమా మేకప్ ఆర్టిస్ట్ చిన్నారులను అమ్మవారి వేషధారణలో తీర్చిదిద్దారు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా శివతాండవ నృత్య ప్రదర్శనలతో చిన్నారులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, భక్తజనం హర్షధ్వానాలతో అభినందించారు.

సినీ సెట్టింగ్‌ను తలపించేలా మండపం.విశాలమైన మైదానంలో అమ్మవారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మండపం, సినీ ఫక్కీలో తీర్చిదిద్దిన భారీ కటౌట్లు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కనులవిందు చేసే అలంకరణలు, వైభవోపేతమైన ఏర్పాట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో సాగుతున్న వేడుకలను చూసేందుకు వందలాది మంది స్థానిక ప్రజలు తరలివస్తూ అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, సాంస్కృతిక కళలు, సేవాభావం కలగలిసిన ఈ వేడుకలు నయా నగర్‌లో భక్తి సందడిని నింపుతున్నాయి ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నయా నగర్ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు ఉచిత వైద్య సేవలు

### జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### మందుల పంపిణీకి పాదూరి కరుణ రూ.35 వేల విరాళం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మిర్యాలగూడ పట్టణం నవజ్యోతి పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ గోపాలం శివన్నారాయణ పర్యవేక్షణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసర వైద్య సేవలు అందించారు. జీబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జన విజ్ఞాన వేదిక సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శిబిరంలో మూర్ఛ, పక్షవాతం, బిపి, షుగర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇచ్చారు. వర్ధంతి సందర్భంగా భర్త జ్ఞాపకార్థం రూ.35 వేల విరాళం కీ.శే పాదురి రాంసుందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో మందుల పంపిణీ ఖర్చుల నిమిత్తం రూ. 35,000 ఆర్థిక సహాయం అందించారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు అవసర మందులను పంపిణీ చేయడం శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, డాక్టర్ సాహితీ, డాక్టర్ హితేష్, పాదూరి రమణారెడ్డి, కోలా శ్రీనివాస్, సత్యనారాయణరావు, బక్కా శ్రీనివాసచారి, మోర్తాల శ్రీనివాసరెడ్డి, కోటానాయక్ కేశవులు నక్క శ్రీనివాస్ , బొచ్చు కోటిరెడ్డి, శోభారాణి జయరాజు శ్రీనివాసరావు కోట్యా, రవి పాల్గొన్నారు

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**బిఆర్ఎస్ యువ నాయకులు జెర్కొని రాజు**



**రంగా రెడ్డి అక్షిత బ్యూరో :** రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ యువ నాయకుడు జెర్కొని రాజు కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు, మహిళలు ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సంబంధిత అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని కోరారు. ఒకవేళ ఓటరు జాబితాలో పేరు లేకపోతే, కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తును సమర్పించాలని తెలిపారు.

**ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన గ్రామపంచాయతీ కార్యాలయాలు, సంబంధిత ఎన్నికల అధికారులు లేదా బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలను) సంప్రదించి ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకోవచ్చని జెర్కొని రాజు తెలిపారు. కొత్తగా ఓటు హక్కు పొందాలనుకునే అర్హులైన యువతీ యువకులు, మహిళలు మీ సేవ కేంద్రంలో లేదా సంబంధిత అధికారిక విధానం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత**

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకపోవడం వల్ల ఓటు వేసే అవకాశాన్ని కోల్పోకూడదని అన్నారు. ప్రతి కుటుంబంలోని సభ్యులు తమ ఓటు వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని కోరారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా ప్రజలందరూ చొరవ తీసుకోవాలి అని బీఆర్ఎస్ యువ నాయకుడు జెర్కొని రాజు విజ్ఞప్తి చేశారు.

# దుర్గా మాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం ఆకునూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏకనంద ఏర్పాటు చేసిన దుర్గామాత పూజా కార్యక్రమాల్లో ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవా రిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ..దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజ లందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లం పల్లి కర్ణాకర్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోతిదాసు, మండల ప్రచార కార్యదర్శి శనిగరం లక్ష్మణ్, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి అక్బర్, మరియు గ్రామ సీనియర్ నాయకులు కె శ్రీనివాస్, కె వీరయ్య, కె మహేష్ రెడ్డి, ఏ రాజశేఖర్ రెడ్డి, పి బాలరాజు, ఎన్ సాయికుమార్, కె శశిధర్, జి రామచంద్రం, బి జయ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు మనకు ఆదర్శం

**షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్**

**అంజి యాదవ్ ఏడవ మహా పాదయాత్ర ప్రారంభం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఆధ్యాత్మిక క్రమశిక్షణను ప్రపంచానికి పరిచయం చేస్తూ, భక్తి మార్గంలో అందరినీ ఆదర్శవంతంగా ముందుకు నడిపిస్తున్న అయ్యప్ప స్వాముల తీరు ఆదర్శనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప భక్తుడు అంజి యాదవ్ శబరిమలైకి చేపట్టిన ఏడవ మహా పాదయాత్రను



ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అంజి యాదవ్ ఆధ్వర్యంలో 21 మంది అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యనిష్ట, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధారణ చేసి నియమ నిష్టలను పాటిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పాదయాత్ర ద్వారా అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు బయలుదేరిన భక్తుల సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అయ్యప్ప స్వాముల యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ భక్తులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, గిరిజన, ఆదివాసీ కోఆర్డినేటర్ పి. రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, ఫరూక్‌నగర్ మండల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, చైర్మన్ అంబటి ప్రభాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్, లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# రాయికల్ టోల్ ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్!

**హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల బారులు..**

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసులు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్‌నగర్ సమీపంలోని రాయికల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ కొనసాగుతోంది. హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీకెండ్‌తో పాటు పండుగ సీజన్ కావడంతో ఒక్కసారిగా వాహనాల సంఖ్య పెరగడంతో టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి అదనపు లేన్లను తెరిచి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైనంతవరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. అ

# బంగారు మైసమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు..

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందెమోహన్ దంపతులు..**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద గల బంగారు మైసమ్మ ఆలయంలో నవరాత్రి ని పురస్కరించుకొని ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాలలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందేమోహన్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు చేశారు. అమ్మవారిని దుర్గామాతగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందెమోహన్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరి పైన ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సుదర్శన క్రియ, యోగతో విజయానికి పునాది



**చిట్యాల అక్షిత ప్రతినిధి:** సుదర్శన క్రియ, యోగ, ధ్యానం సాధనతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు. ఆదివారం చిట్యాల మండలం చిన్న కాపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హ్యాపీనెస్ కోర్సు ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు యోగ, ధ్యాన సాధనలు బోధించారు. కోర్సుకు సహకరించిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పల్లపు బుద్ధుడిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, గ్రామస్థులు, యువకులు, భవానీ మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## శ్రీ శారదా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్‌లోని శ్రీ శృంగేరి శారదాపీఠంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా లలితా త్రిపుర సుందరి అలంకారంలో కొలువుదీరిన శ్రీ శారదా అమ్మవారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు. ఎమ్మెల్యే వారివెంట స్థానిక నాయకులు,భక్తులు, కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ షిరిడి సాయి సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**నడిగూడెం, అక్షిత న్యూస్:** శిరిడి సాయి సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నడిగూడెం సాయి బాబా మందిరంలో నిర్వహించారు. రేపాల పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడుగా పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనంతల కృష్ణయ్య, ఆర్థిక కార్యదర్శిగా బీ మహేష్, ఉపాధ్యక్షులుగా ఎస్ ఎన్ మూర్తి బోనగిరి ఉపేందర్ , సహాయ కార్యదర్శిలుగా అనంతుల మహేష్ ,దివ్వెల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా వందన దయాకర్, వందనపు సూర్యప్రకాశరావు, బెల్లంకొండ సత్యనారాయణ, వందనపు కృష్ణమూర్తి , మండవ వెంకటేశ్వరరావు ,నాగవరపు రాము, చారాల విజయ, వి మురళీ మోహన శర్మ, కొప్పుల శేఖర్ రెడ్డి, చాపల శ్రీహరి రాజు, మండవ బిక్షం, నకిరేకంటి కిషోర్, గౌరవ సలహాదారులుగా రేపాల పురుషోత్తం ,ఎం వి రమణ రావు ,చిల్లంచర్ల సత్యనారాయణ ,లావురి బాలాజీ నాయక్ ,వందనపు చంద్రమోహన్లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

## దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# క్రీడా రంగంలో గ్రామీణ యువత రాణించాలి..

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు రూ.20,000/- ఆర్థిక సహాయం..



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండలం తాళ్లగుట్ట తండా. నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు నిర్వాహకులకు రూ.20,000/- ఆర్థిక సహాయం అందించి, గ్రామీణ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు తన వంతు సహకారం అందించారు..ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.క్రీడలు యువతకు శారీరక దృఢత్వాన్ని అందించడంతో పాటు మానసికంగా బలంగా ఉండేందుకు దోహదపడతాయి.క్రమశిక్షణ,పట్టుదల సమయపాలన జట్టుగా కలిసి పనిచేయడం,గెలుపోటములను సమానంగా స్వీకరించడం వంటి విలువలను క్రీడలు నేర్పిస్తాయి..ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారు.. వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే ఉన్నత స్థాయికి ఎదిగి తమ గ్రామాలకు మంచి పేరు తీసుకురాగలరు.యువత చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి సారించాలి.క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చు. గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయి.. యువత అభివృద్ధికి,క్రీడల ప్రోత్సాహానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ.మా తండాలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకారం అందించడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందించిన రూ.20,000/- ఆర్థిక సహాయం టోర్నమెంట్ నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుంది.. గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు ఇలాంటి ప్రోత్సాహం ఎంతో అవసరం" అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో.ఆర్. కిషన్ (ఉపసర్పంచ్) ఆర్.చిన్నకృష్ణ (యూత్ ప్రెసిడెంట్),ఆర్.శ్రీనివాస్ (వైస్ ప్రెసిడెంట్),బానుచందర్,హరికిషన్,రంజిత్ కుమార్,సురేష్,హన్నా,ప్రదీప్,అరుణ్,పవన్,పవన్,బక్కి,కిషన్,అశోక్,జండర్,వినోద్,రమేష్,రతన్,నవీన్,కోటేష్, శ్రీను లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోతున్న పంటలు.. కుమిలిపోతున్న రైతన్నలకు అండగా బీజేపీ

### 20 ఏళ్ల జూపల్లి పాలనలో కొల్లాపూర్ కెనాల్స్ సర్వనాశనం

### నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు కెనాల్స్ బాట





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోల్,తీర్నాంపల్లి, మారేడుమాన్ దిన్నె, చంద్రబండ తండా,యాపట్ల,చిన్న కార్పాముల గ్రామాల్లో సాగునీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను,రూపురేఖలు కోల్పోయిన కెనాల్స్‌ను స్థానిక రైతులతో కలిసి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల గోడు వింటూ ఎండిన పంటలను చూసి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు..

గత కొన్నేళ్లుగా కాలువ పూడికతీత లేదు,పట్టించుకునే నాథుడే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు..

జొన్నలబోగుడ రిజర్వాయర్ నుంచి కల్వకోల్,తీర్నాంపల్లి గ్రామాల్లోని దాదాపు 2,000 ఎకరాలకు పైగా సాగునీరు అందించాల్సిన ప్రధాన కాలువ పూర్తిగా జమ్ము,మట్టితో మూసుకుపోయింది.కొన్ని సంవత్సరాలుగా కాలువల పూడికతీత గానీ, కనీస మరమ్మత్తులు గానీ చేపట్టిన దాఖలాలు లేవు.ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చేతగానితనం వల్ల నీళ్లు రాక,పంటలను కాపాడుకోవడానికి ఒక్కో రైతు సుమారు □6 లక్షల నుండి □8 లక్షల వరకు అప్పులు చేసి,మెయిన్ కెనాల్ నుంచి సొంత ఖర్చులతో పైప్‌లైన్లు వేసుకునే దయనీయ స్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు..

రెండు దశాబ్దాలకు పైగా కొల్లాపూర్ నియోజకవర్గాన్ని ఏలుతున్న జూపల్లి కృష్ణారావు నిర్లక్ష్యం వల్లే ఈ రోజు నియోజకవర్గంలో సాగునీటి వ్యవస్థ చిన్నాభిన్నమైంది.రైతుల ఓట్లతో గెలిచి,వారి పొలాలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకోవడం జూపల్లి దివాలకోరుతనానికి నిదర్శనమన్నారు..

ఇప్పటి వరకు పంటలకు నీరందించడంలో ప్రభుత్వం,మంత్రి పూర్తిగా విఫలమయ్యారని తక్షణమే యుద్ధప్రాతిపదికన కాలువల పూడికతీత పనులు చేపట్టి,చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలి.సొంత డబ్బులతో పైప్‌లైన్లు వేసుకుని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు..

ఈ పర్యటనల్లో బీజేపీ జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు..

# గులాబీ గూటికి.. పెంజర్ల వాసులు

**యువకుల రాకతో కొత్తూరు మండలంలో కొత్త జోష్**

**ఉపసర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి,మరో ఎనిమిది మంది వార్డు సభ్యులతో యువకులు సుమారు 100 మంది చేరిక**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కండువా కప్పి పార్టీలో ఆహ్వానం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కొత్తూరు మండల రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది.పార్టీల్లో చేరికలు, నాయకుల మంతనాలు, గ్రామస్థాయి రాజకీయ సమీకరణాలు కొత్త చర్చకు తెరలేపుతున్నాయి.ముఖ్యంగా పెంజర్ల గ్రామానికి చెందిన పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ఆదివారం కాంగ్రెస్,ఇతర పార్టీని వీడి బీఆర్ఎస్‌లోకి చేరడంతో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది!

**పెంజర్ల నుంచి.. గులాబీ గూటికి..**

ఇప్పటి వరకు కాంగ్రెస్,ఇతర పార్టీలతో కలిసి కొనసాగిన స్థానిక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ వైపు అడుగులు వేశారు.దీంతో గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. యువకుల కోరిక మేరకు ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి,మరో



ఎనిమిది మంది వార్డు సభ్యులతో సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో పార్టీ గూటికి చేరారు.ఈ చేరిక కార్యక్రమం ఎమ్మెల్సీ నాగరి కుంట నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా కొనసాగింది. ఉపసర్పంచ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు ఒకేసారి పార్టీ మారడంతో గ్రామస్థాయిలో రాజకీయ లెక్కలు మారే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**నవీన్ రెడ్డి స్వగృహంలో.. భారీ చేరికల సందడి..!**

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి స్వగృహం మొదల్లగూడలో చేరిక కార్యక్రమం ఘనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొత్తూరు మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావడంతో కొత్తూరు గులాబీ మయంగా మారింది.అదే విదంగా పెంజర్ల గ్రామం నుంచి భారీ కాన్వాయ్‌తో ఏమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వగృహంమునకు తరలిరావడంతో కొత్తూరు మండలంలో గులాబీ.. గర్జన వాతావరణం చోటుచేసుకుంది.

**గులాబీ పార్టీలో చేరిన వారు**

ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,వార్డ్ సభ్యులు వేదంతా చారి,ఎస్.కె అర్బాస్,మంద మాధవి శ్రీను,ఆకనపల్లి మాధవి సహదేవ్,రాముట్ల రాములు, మైబుజ్జి,రమాదేవి శేఖర్,యువకులు మంద శ్రీనివాస్,వనం జంగయ్య,పోచమోని శంకర్,రాముట్ల రాములు,దిమూల ప్రవీణ్,ఆకన్పల్లి శివ,పలుకుట శ్రీను,బురమోని రమేష్,బురిగల్ల ప్రశాంత్(నాని),తెలుగు మహేందర్,వెంకటాపురం అశోక్,కోట బీరయ్య,కుమ్మరి జంగయ్య,షేక్ జాంగిర్,షేక్ అఫ్రోజ్,షేక్ కాజా పాషా, ఎర్రోళ్ల నరసింహ,ఎర్రోళ్ల ప్రశాంత్,గూడబ్ రాజేష్, ఇర్రపల్లి శేఖర్,లింగారి సత్తిపాల్,మంగలి పవన్,కమ్మరి రాజు,కావలి నాని,ఇంద్రపల్లి శ్రీధర్,మంద జస్వంత్,మంద విష్ణువర్ధన్,ఈర్లపల్లి శ్రీధర్,రాముట్ల కార్తీక్,లుంగారి నాని,ఆకంపల్లి జై కిషోర్,దేశాల సురేష్,ఇక్కలగారి వినీత్,తలారి నాని,ఈర్లపల్లి శ్రీశైలం తదితరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్యాగరి రాజు,విలేజ్ వైస్ ప్రెసిడెంట్ కొరట్ల రాములు, పోచయ్య,యువ నాయకుడు శివ చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో రెడ్డిస్-యాదవ్స్ బతుకమ్మ సంబరాలు

**సంప్రదాయబద్ధంగా వేడుకలు..**
**మహిళల ఆటపాటల సందడి**



**లోకేశ్వరం, అక్టోబర్ 18 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో రెడ్డిస్--యాదవ్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకలకు తీసుకొచ్చారు.

సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ పాటలు పాడారు. సంప్రదాయ ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. దీంతో వేడుకల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డిస్, యాదవ్స్ సంఘాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు...

# సామాన్యులకు రుణాలివ్వట్లే



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** జాతీయ బ్యాంకులు సామాన్యులకు ఎన్ని రుణాలు, బియ్యం పరిశ్రమలకు ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చారో సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం -2002 కింద కోరినట్టు సామాజిక కార్యకర్త బాణావత్ రతన్ సింగ్ నాయక్ తెలిపారు. జాతీయ బ్యాంకుల మేనేజర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్లకు లేఖలు పంపినట్టు ఆయన తెలిపారు. బియ్యం పరిశ్రమలు, తవుడు పరిశ్రమలకు ఎన్ని కోట్ల రూపాయలు ఎవవరికి రుణాళిచ్చారో తెలపాలన్నారు. రైతులకు స్వల్ప కాలిక పంట రుణాలు, దీర్ఘకాలిక, స్వల్ప కాలిక పంట రుణాలు ఎన్ని కోట్లు ఇచ్చారో సమాచారం ఇవ్వాలని, అదేవిదంగా సామాన్యులకు పరిశ్రమల కోసం ఎన్ని కోట్లు, ఎంత మందికి ఇచ్చారో సమాచారం ఇవ్వాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో సామాన్య ప్రజానీకానికి స్వల్ప, దీర్ఘ కాలిక రణాలు ఎన్ని ఎంత మందికి ఇచ్చారో తెలపాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలకు ఎంత మందికి ఎన్ని కోట్లు ఇచ్చారో తెలపాలని ఆయన కోరారు. సామాన్యులకు ఇళ్లు నిర్మించుకునేందుకు ఎంత మందికి ఎన్ని కోట్లు ఇచ్చారో తెలపాలని కోరారు. బ్యాంకులను ప్రశ్నించడం సామాన్యుడు అలవర్చుకోవాలని, అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు.

# సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్కే ఖాదర్ బాబా ఎన్నిక

**జనరల్ సెక్రటరీగా బర్రె రామకృష్ణ**

**నూతన కమిటీకి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభినందనలు**

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం**

**ఐక్యత, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి**

**ఇంటి స్థలాలు, హెల్త్ కార్డుల సాధనకు ప్రాధాన్యం**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం దావత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిలో జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్కే ఖాదర్ బాబా, జనరల్ సెక్రటరీగా బర్రె రామకృష్ణ ఎన్నికయ్యారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలనే ఆకాంక్షతో నూతన కమిటీ ఏర్పాటైంది.ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎస్కే ఖాదర్ బాబా,ప్రధాన కార్యదర్శిగా బర్రె రామకృష్ణ ఎన్నిక కావడంతో పలువురు జర్నలిస్టులు, కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీ జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వారి సంక్షేమానికి అవసరమైన చర్యల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయాలువ్యక్తమయ్యాయి.జర్నలిస్టులు సమాజానికి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్రపోషిస్తున్నారని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తున్నారని పలువురు పేర్కొన్నారు. అటువంటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి కుటుంబాల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా నూతన కమిటీ చొరవ చూపాలనే ఆకాంక్ష వ్యక్తమైంది.నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా బీవీ రామారావు, వైస్ ప్రెసిడెంట్‌గా కోటా అశోక్, జాయింట్ సెక్రటరీగా బట్రా శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎండీ మునీర్, ప్రచార కార్యదర్శిగా జంగం కిరణ్ బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులు త్రిమూర్తులు, నిమ్మగడ్డ శ్రీకాంత్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా పూరేటి శ్రీను, వాసు రావు, ఎస్కే భాష, టి. రాంబాబు, దార్ల సురేష్, నల్లా సత్యనారాయణ, కిన్నెర వెంకట రమణ, షణ్ముఖ, గుంటూరు రామకృష్ణ, పాలకుర్తి శ్రీనివాసరావు, బాల మురళీమోహన్ తదితరులు ఎన్నికయ్యారు.నూతన కమిటీకి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభినందనలు తెలిపారు.సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఐ.శ్రీను,పి.శ్రీనివాసరావు, ఎన్. రాంబాబు, అరుణ్, విష్ణు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెరువు వద్ద బతుకమ్మ మెట్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా, గ్రామంలోని ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మించిన మెట్లను ఆదివారం గ్రామ సర్పంచి కొమ్మురవి పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు బతుకమ్మ నిమజ్జనం కోసం చెరువులోకి సులభంగా దిగేందుకు వీలుగా ఎల్లమ్మ చెరువు వద్ద మెట్లు నిర్మించామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక్కో చెరువును ఎంపిక చేసి అన్ని చెరువుల వద్ద మెట్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. మండల ప్రజలకు, గ్రామస్తులకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కరెడ్ల కౌసల్య మాధవరెడ్డి, వెలుగల లావణ్య రఘువీర్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు అందే లక్ష్మి, సూర అనిత సంపత్, జూపల్లి కార్తీక్ రెడ్డి, మహమ్మద్ అహ్మద్, తాటికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, స్వర్గం రాజేష్, గ్రామ పెద్దలు ఉల్లేంగల ఏకానందం, తాటికొండ రాములు, అందెనాని బాబు, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో గ్రామీణ యువత రాణించాలి

**క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు రూ.20,000/- ఆర్థిక సహాయం**

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండల పరిధిలోని తలకొండపల్లి మండలం - తాళ్లగుట్ట తండాలో.నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఁ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై క్రీడాకారులను అభినందించారు..

ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు నిర్వాహకులకు రూ.20,000/- ఆర్థిక సహాయం అందించి, గ్రామీణ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు తన వంతు సహకారం అందించారు..

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..క్రీడలు యువతకు శారీరక దృఢత్వాన్ని అందించడంతో పాటు మానసికంగా బలంగా ఉండేందుకు ళా ఉండేందు తాళ్ళాగుట్ట తండా దోహదపడతాయి.. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టుగా కలిసి పనిచేయడం, గెలుపోటములను సమానంగా స్వీకరించడం వంటి విలువలను క్రీడలు నేర్పిస్తాయి..ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభకలిగిన క్రీడాకారులు ఉన్నారు.. వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే ఉన్నత స్థాయికి ఎదిగి తమ గ్రామాలకు మంచి పేరు తీసుకురాగలరు. ఈ కార్యక్రమంలో

తాళ్ళగుట్ట తండా..ఉప సర్పంచ్ గౌరీపల్లి రామ్. తదితరులు పాల్గొన్నారు.

# ఈటూరులో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ గట్టు, బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేలు**



**నాగారం, అక్షిత ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గం, నాగారం మండలం ఈటూరు గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ గట్టును, అలాగే తెలంగాణ సంస్కృతికి ప్రతీకయైన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మందుల సామేలు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈటూరు గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది.

ఈ సందర్భంగా గ్రామ కూడలి నుండి బతుకమ్మ గట్టు వరకు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళల ఆటపాటలు, కోలాటాలు గ్రామ వీధుల్లో పండగ వాతావరణాన్ని నింపాయి.

బతుకమ్మ గట్టును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఒక సజీవ సాక్ష్యమని కొనియాడారు. లోకమంతటా ప్రకృతిని పూజించే ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఆటబిడ్డలందరికీ ఆయన సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈటూరు గ్రామం గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ... గ్రామంలో ప్రజలందరూ కలిసికట్టుగా, పండుగలను ఇంత ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ వంగూరి దామోదర్ మరియు స్థానిక నాయకులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాబోయే రోజుల్లో ఈటూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, అవసరమైన నిధుల మంజూరుకు మరియు మౌలిక వసతుల కల్పనకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్మించిన ఈ బతుకమ్మ గట్టు మహిళలకు పండుగ వేళల్లో ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆత్మ కమిటీ అధ్యక్షులు పానుగంటి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకట బిక్షం, ఈటూరు గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్, తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, గ్రామ వార్డు మెంబర్లు, స్థానిక ముఖ్య నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు ఈటూరు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎస్టీయూ**



**నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి:** ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ నివేదికను తెప్పించడంతో పాటు, హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.

ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భవనంలో ఎస్టీయూ ప్రత్యేక కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఏఐఎస్టీఎఫ్ ఆడిటర్ ఎం. పర్వత్ రెడ్డి మాట్లాడుతూ...., ఎస్టీయూ 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో నిర్వహించే వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఇటీవల ఇండోనేషియా రాజధాని జకార్తాలో 40 దేశాల ప్రతినిధులు పాల్గొన్న అంతర్జాతీయ విద్యా సదస్సులో పాల్గొని తిరిగి వచ్చిన ఎం. పర్వత్ రెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్టీయూ శాఖ ఘనంగా సన్మానించింది.

ఎస్టీయూ 80 సంవత్సరాల ఉత్సవాలను నవంబర్ 14న ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ రెడ్డి ప్రకటించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు కె. రమేష్, డి. ప్రభాకర్, కె. రఘురాం రెడ్డి, జిల్లా నాయకులు కర్ణాకర్ రెడ్డి, సత్యనారాయణ, బాలస్వామి, హనుమంత రెడ్డి, జమీల్ అహ్మద్, మురళి, ప్రవీణ్ కుమార్, నరసింహ, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, మండల బాధ్యులు శివశంకర్, హుస్సేన్, నారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాలు పుణ్య కార్యాలు

**దుర్గాదేవి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** అన్నదానం మహా పుణ్యకార్యమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవత్వానికి ప్రతీక అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కోదాడ నయా నగర్‌లోని జ్యోతి అపార్ట్‌మెంట్ 15 వ వార్డు లో దుర్గామాత విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మల్లీశ్వరితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.

దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత కాటేపల్లి నరసింహారావు సేవలను వారు కొనియాడారు. పండుగ వేళ భక్తులకు, ప్రజలకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక చింతనను బలోపేతం చేస్తాయని అన్నారు. దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వడం సమాజానికి ఆదర్శమని తెలిపారు.

నయా నగర్ జ్యోతి అపార్ట్‌మెంట్ ఏరియా వాసులు నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న పూజలు, అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయని కొనియాడారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కమిటీ చైర్మన్ డాక్టర్ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ షఫీ, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ చందర్ రావు , మహా అన్న దాతలు కాటేపల్లి సావిత్రమ్మ నరసింహారావు, స్వాతి కృష్ణ నరేష్, లక్ష్మి రాధిక, లక్ష్మి నారాయణ, స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ లు, పలు పార్టీల నాయకులు ఉన్నారు.